క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల సందడి



పూర్వ విద్యార్థులు

కొయ్యూరు: కాకరపాడులో పూర్వ విద్యార్థులు సందడి చేశారు. కొయ్యూరు గురుకుల పాఠశాలలో చదివిన 1999 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఇక్కడ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల కిందట చదువుకున్న వారంతా ఒకే చోట చేరడంతో ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కొందరు ఉద్యోగాలు, మరి కొందరు వ్యవసాయం, వ్యాపారం చేస్తున్నారు. ఒకే చోట ఎక్కువ మంది కలుసుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఇక నుంచి వీలుంటే ఏటా కలుసుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు.

రామకృష్ణ మిషన్‌లో 100 మందికి వైద్య సేవలు

రంపచోడవరం: రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక రామకృష్ణ మిషన్‌లో వైద్యులు దాసరి ఉమ మహేష్, రాయుడు శ్రీనివాస్, ఎస్. సంపత్‌కుమార్ వంద మంది రోగులకు వైద్య సేవలందించారు. అవసరమైన వారికి రక్త, థైరాయిడ్, తదితర పరీక్షలు నిర్వహించారు. రామకృష్ణ మిషన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ కోరారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మఠం కార్యాలయం ఇన్‌చార్జి స్వామీ వేదవిద్య నంద మహారాజ్, క్యాంప్ కోఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. రోగులకు, సహాయకులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

జగనన్నను గెలిపిద్దాం...



చీమిడిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

అనంతగిరి: వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆధ్వర్యంలో భీంపోల్ పంచాయతీ చీడిమిపల్లిలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంక్షేమ పథకాలపై విస్తృతంగా వివరించారు. 2024లోని జగనన్న సీఎం చేసేందుకు ప్రతి ఓటరు ముందుకు రావాలని కోరారు. ఎంపీటీసీ అశోక్, ఉపాధ్యక్షుడు సూర్యానారయణ, జేఏసీఎస్ జిల్లా కోఆర్డీనేటర్ గంగులు, మాజీ సర్పంచ్ చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

గృహ సారథి మృతికి సంతాపం

పాడేరు: గుత్తులపుట్టులో వైఎస్సార్‌సీపీ గృహ సారథి కోడా మత్స్యరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు సంతాపం తెలిపారు. ఆదివారం ఉదయం వీరు మత్స్యరాజు భౌతికదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మండలాధ్యక్షుడు సీదరి రాంబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కూడా సురేష్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

పాలిసెట్ ఉచిత శిక్షణ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న కేకేవీపీ నారాయణరావు

అనకాపల్లి: విద్యార్థి దశ నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు యువత ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపకుడు, వైద్యుడు కేకేవీపీ నారాయణ రావు అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారి కల్యాణి నర్సింగ్ హోమ్ మేడపైన ఆదివారం ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఏళ్లుగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే టెస్ట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిసెట్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 25 వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందన్నారు.

హోరెత్తిన ధనలక్ష్మి ఎన్నికల ప్రచారం

- దేవీపట్నం మండలంలో జన నీరాజనం
- ఇంటింటికీ వెళ్లి పలకరించిన రంపచోడవరం ఎమ్మెల్యే



ఫజుల్లాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

దేవీపట్నం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎన్నికల ప్రచారం హోరెత్తింది. మీలో ఒకరిగా.. మీ కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానంటూ ఇంటింటికీ వెళ్లి తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించిన ఆమెకు అడుగడుగునా జన నీరాజనం పట్టారు. మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. ఆదివారం సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఫజుల్లబాద్ గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్నారు. పూజలు అనంతరం ఆమె ప్రచారం ప్రారంభించారు. ఇందుకూరు, మంటూరు, దేవీపట్నం పంచాయతీలకు చెందిన పలు గ్రామాలు, పోలవరం నిర్వాసిత కాలనీల్లో సందర్శించి ఇంటింటా ప్రచారం చేశారు. టీడీపీ పాలనలో నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. జన్మభూమి కమిటీలు ప్రజలను దోచుకుతిన్నాయని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం అమలు చేశారన్నారు.

ఎటువంటి అవినీతికి తావులేకుండా అర్హత కలిగిన ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. మండలంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఐదేళ్లలో రూ.135 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. పాలన ప్రజల ముందుకు తెచ్చేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులో తెచ్చామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించేందుకు వలంటీర్ వ్యవస్థను తెచ్చామన్నారు. నియోజకవర్గంలో 20 వేల మందికి దాదాపు 50 వేల ఎకరాలకు పట్టాలు అందించి తక్షణం రైతు భరోసా అమలు చేశామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేలా విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. రానున్న కాలంలో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పాటుపడతామన్నారు. మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే తనను, ఎంపీగా తనూజరాణిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సత్యవేణి నాయకులు బాబ్జి, సత్యనారాయణ, పెద్దబ్బాయి దొర, మురళీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గంగవరం మండలంలో ప్రచారం..

గంగవరం: గంగవరం మండలంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు లక్కొండ, గొరగొమ్మి, పెదగార్లపాడు, దొరమామిడి, కొత్తాడ, సూరంపాలెం, రాయబంధ గ్రామాల్లో ప్రచారం చేస్తారన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని కోరారు.

ఓటమి భయంతోనే వైఎస్సార్‌సీపీ అభ్యర్థిపై దుష్ప్రచారం

- పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్



మాట్లాడుతున్న పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్

అరకులోయ రూరల్: ఓటమి భయంతోనే వైఎస్సార్‌సీపీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంపై దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటని పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ విమర్శించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక రెండు రోజుల నుంచి అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగంపై సోషల్ మీడియా, ఇతర పత్రికల్లో వచ్చిన వాటిల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. ఆశావహులు ఉండటం వాస్తవమేనని, అందరూ కలిసికట్టుగా పార్టీ గెలుపునకు పనిచేస్తున్నామన్నారు. ఇకపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక చేతకాని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మా ఐక్యత ఏంటో ఎన్నికల్లో సత్తా చూపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సత్రుగున్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శెట్టి వెంకటరావు, సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, కామేష్, రామూర్తి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీరు వ్యవస్థపై చంద్రబాబు కుట్ర



జల్లేపల్లి రామన్నదొర

రంపచోడవరం: సచివాలయ వ్యవస్థ ద్వారా వేకువజామునే ఇంటింటికీ పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తూ.. అలుపెరగని సేవ చేస్తున్న వలంటీర్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కుట్ర చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, సొసైటీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్నదొర ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. వలంటీర్ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి అక్కసు వెళ్లగక్కుతూనే వచ్చారన్నారు. వలంటీర్లు బస్తాలు మోస్తున్నారు, ఇదేం ఉద్యోగం, డేటా కలెక్ట్ చేస్తున్నారు అంటూ చౌకబారు ఆరోపణలు చేశారన్నారు. 2024 ఎన్నికల్లో గెలవలేమని జనసేన పార్టీ, బీజేపీతో కూటమి కట్టి కుతంత్రాలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి ఏపీలోని 66 లక్షల మంది పింఛన్‌దారుల కన్నీటి వరదలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు.

మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించాం

- ఎన్నికల ప్రచారంలో ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్



చట్లవాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్

రంపచోడవరం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్ అన్నారు. మారేడుమిల్లి మండలం చట్లవాడ తదితర గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(అనంతబాబు) మారేడుమిల్లి మండలంలోని మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించారన్నారు. బోదులూరు నుంచి చట్లవాడ, పొట్లవాడ మీదుగా అనేక గ్రామాలను కలుపు రింగ్ రోడ్డు పనులు చేస్తున్నామన్నారు. మారేడుమిల్లి– ఆకుమామిడి కోట గ్రామాల మధ్య 14 ఏళ్ల క్రితం ప్రారంభించిన బ్రిడ్జి నిర్మాణాన్ని వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేశారని తెలిపారు. కార్యక్రమంలో త్రిత్వకుమార్, వినోద్, నవీన్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఓటమి భయంతోనే పింఛన్లకు ఆటంకం'

అనకాపల్లి : కూటమి ఓటమి భయంతోనే ప్రతీ నెల ఒకటో తేదీన తెల్లవారక ముందే అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ అందకుండా కుట్రలు పన్నిందని వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. పింఛన్లు అందించకుండా వలంటీర్లను అడ్డుకున్న టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను ఓడించి, బదులు తీర్చుకోవాలని లబ్ధిదారులను కోరారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

- జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచి పెడుతున్న క్రైస్తవులు, పాస్టర్లు



అరకులోయ టౌన్: ఈస్టర్ సందేశాన్ని అందిస్తు్న రెవరెండ్ సంజీవ్‌కుమార్, సంఘస్తులు



అరకులోయ రూరల్: దైవ సందేశమిస్తున్న క్రైస్తవ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌డానియల్

పాడేరు: ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం జిల్లా కేంద్రమైన పాడేరు పట్టణంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలను ఎంతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఒకరికి ఒకరు ఈస్టర్ శుభకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని ఎల్ఈఎఫ్ చర్చి, సీబీఎం చర్చి, మోస్ట్ ఐ గాడ్ చర్చి, కల్వరి బాప్టిస్ట్ చర్చి, సీయోను చర్చి, చర్చి ఆఫ్ ద లివింగ్ గాడ్ పెలోషిప్, అగాపే చర్చి, బేతాని ప్రార్థన మందిరంతోపాటు ఇతర చర్చిల్లో ప్రత్యేక క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రేమ, శాంతిని బోధించి యేసు క్రీస్తు సర్వ మానవాళి చేసిన పాప క్షమాపణ కోసం తన రక్తాన్ని చిందించి శిలువాపై ప్రాణాలర్పించి తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచిన దినమే ఈస్టర్ పర్వదినమని పాస్టర్లు హితబోధ చేశారు. అనంతరం పాడేరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచి పెట్టారు. కార్యక్రమంలో పాస్టర్స్ బిషప్ డాక్టర్ దైవకృపా చిక్కాల, వైఎస్సార్‌సీపీ పాస్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబూరావు, పాస్టర్లు జాషువా, డేవిడ్, సాల్మన్, డానియేల్, మత్స్యరాజు, యోబు, పాపిటిరావు, జోషిపాల్, యూసీవైఏ సలహాదారులు ఎస్. కళ్యాణం, ప్రధాన కార్యదర్శి స్టీవెన్ శ్రీనివాస్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ టౌన్/రూరల్: మండలంలోని పలు చర్చిల్లో ఈస్టర్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరకులోయ లూథరన్ మిషన్ డైరెక్టర్ రెవరెండ్ బి.ఇ. సంజీవ్‌కుమార్ వ్యాకోపదేశం చేశారు. అరకులోయలో బాప్టిస్టు, బెరాక, క్రైస్ట చర్చి డైరెక్టర్లు వెయిన్ జోసఫ్, స్టీఫెన్, ప్రసాద్‌లతోపాటు బోసుబెడ, సుంకరమెట్ట, పానిరంగిని, తదితర గ్రామాల చర్చిల్లో పాస్టర్లు కె.ఎస్. బాబూరావు, భాస్కరరావు, సద్రక్, ప్రసాదరావు ఈస్టర్ సందేశాన్ని అందించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాలిసింగరం చర్చిలో క్రైస్తవ మైనార్టీ జిల్లా అధ్యక్షులు మోష్య విజయ్‌డానియల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడిచి క్రైస్తవ దైవమార్గం ఆచరించాలన్నారు. కొత్త భల్లుగుడ చర్చిల్లో హార్ట్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ మినీస్ట్రీస్, వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు బిషప్ మాణిక్యం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల్లో మిఠాయిలు పంచిపెట్టారు. చర్చిల సంఘ పెద్దలు అప్పలరాజు, బజ్జింగు, శాంతిభూషణ్‌రాజు, డొంబుర్‌దోర్, ఆనందరావు, బాబూరావు పాల్గొన్నారు.

కొయ్యూరు: ఈస్టర్ సందర్భంగా ఆదివారం మంప, రేవళ్లు, యర్రగొండ, వంతమర్రి, దొడ్డవరం, చీడిపాలెం, రావణాపల్లి, డౌనూరు, కొమ్మిక దేగలపాలెం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చి క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు.

ఎటపాక: మండలంలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు శిలువే మరణం పొంది మూడో దినమున ఆత్మ పూర్ణుడై తిరిగి లేచాడనే విశ్వాసంతో ఈస్టర్ వేడుకను జరుపుకుంటారు. ఈ సందర్భంగా జీకే పాడు, గౌరిదేవిపేట, సీతాపురం, నందిగామ తదితర గ్రామాల చర్చిల్లో ప్రార్థనలు చేశారు. పలు చర్చిల్లో చిన్నారులు క్రైస్తవ గీతాలకు నృత్యాలు చేశారు.

కూనవరం: మండలంలోని పలు చర్చిలు ఆదివారం విశ్వాసుల ప్రార్థనలతో మార్మోగాయి. తెల్లవారుజాము నుంచే విశ్వాసులు ప్రార్థనా మందిరాలకు చేరుకోని ఏసుక్రీస్తును స్తుతిస్తూ కీర్తనలు ఆలపించారు. ఈ సందర్భంగా పాస్టర్లు కేకు కట్ చేసి ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో పాస్టర్లు సీఎస్ఐ, బిలీవర్స్, బేతాలు చర్చి పాస్టర్ కిరణ్, దివాకర్, లూథర్, విశ్వాసులు దేవరకొండ ధర్మారావు, జయరాజు, కె. రవికుమార్ పాల్గొన్నారు.



కూనవరం సీఎస్ఐ చర్చిలో పార్థనలు చేస్తున్న పాస్టర్లు



ఎటపాక: చర్చిలో గీతాలు ఆలపిస్తున్న చిన్నారులు



అరకులోయ రూరల్: కొత్త భల్లుగుడలో చిన్నారులకు మిఠాయిలు పంచుతున్న పాస్టర్

జగనన్న పాలనలోనే ప్రజా సంక్షేమం

- పేదలందరికీ సంక్షేమ పథకాలు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ అనంతబాబు



కన్నాయిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు

ఎటపాక: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే ప్రజా సంక్షేమం జరిగిందని ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండలంలోని కన్నాయిగూడెం, చింతలగూడెం, చెన్నంపేట, ఎటపాక, రాజుపేట, పురుషోత్తపట్టణం, గుండాల తదితర గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కన్నాయిగూడెంలో మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో పేదలంతా సంక్షేమ పథకాలు అందుకుని సంతోషంగా ఉన్నారని చెప్పారు. అవినీతి రహిత పాలనలో అర్హుల చెంతకే పథకాలు అందించిన ఘనత జగనన్నదేనని అన్నారు. గత టీడీపీ పాలనలో పేదలకు ఒక్క సంక్షేమ పథకం ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. పాలనను ప్రజల చెంతకే చేర్చేందుకు గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా పథకాలు ఇంటికే అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రతీ ఇంటికి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఐదేళ్లలో పథకాల రూపంలో లబ్ధి కలిగిన విషయం ప్రతీ పేదవాడికి తెలుసన్నారు. ఐదేళ్లలో ఎటపాక మండలానికి రూ.180 కోట్లు పథకాల రూపంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారన్నారు. ఇదే విధంగా సంక్షేమ, అభివృద్ధి పాలన కొనసాగించేందుకు వైఎస్సార్ సీపీ ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా నాగులపల్లి ధనలక్ష్మిని, ఎంపీగా తనూజ రాణిని గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల కన్వీనర్ తానికొండ వాసు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రిప్రగడ నర్సింహారావు, సొసైటీ చైర్మన్ పసుపులేటి లక్ష్మణరావు, పార్టీ ఉపాధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే పొత్తులు

- గెలుపు వైఎస్సార్ సీపీదే
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



ఆర్.డుంబ్రిగుడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ, అసెంబ్లీ అభ్యర్థి మత్స్యలింగం

అరకులోయ రూరల్: ఓటమి భయంతోనే టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు పొత్తులతో ఎన్నికలకు వస్తున్నాయని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం విమర్శించారు. ఆదివారం పెదలబుడు పంచాయతీ ఆర్.డుంబ్రిగుడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమన్నారు. రాష్ట్రంలో జగనన్నను రెండో సారి సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. అరకు పార్లమెంట్ అభ్యర్థి తనూజరాణి, అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగంలకు ఓటు వేసి గెలిపించుకుందామన్నారు. గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు చేస్తున్న హామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. జగనన్న ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మరింత సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, ఎంపీటీసీ సత్రుగున్, నాయకులు సంపత్‌కుమార్, బాలరాజు, రామరావు, సాంబ, రామూర్తి, సత్యానందం, జీనబంధు, మోహన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని గెలిపిద్దాం.. జగనన్నను సీఎం చేద్దాం..



పనసపుట్టులో మేము సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్న నేతలు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని గెలిపిద్దామని, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దామని పార్టీ మండలాధ్యక్షుడు పాంగి పద్మారావు తెలిపారు. పనసపుట్టు, జోలాపుట్టు పంచాయతీల్లోని పలు గ్రామాల్లో మేము సిద్ధం– మా బూత్ సిద్ధం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ నేతలు కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు పద్మారావు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వమూ చేయని అభివృద్ధి తమ ప్రభుత్వం చేసిందన్నారు. మారుమూల గ్రామాలకు పక్కా రోడ్లు నిర్మించిందన్నారు. గడప వద్దకే అన్ని రకాల సంక్షేమ పథకాలు ఎటువంటి లంచాలు లేకుండా అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ జగబంధు, సర్పంచులు నీలకంఠం, నోయిన, రమేష్, ఎంపీటీసీలు కమల, గణపతి, మండల సలహాదారు మత్స్యలింగం, మండల నేతలు తిరుపతి, సన్యాసిరావు, రాంప్రసాద్, సుందరరావు, పులిరాజు, తిరుపతిరావు, జగన్నాథం, దాసు, త్రినాథ్ పాల్గొన్నారు.

మత్స్యలింగానికే అన్ని వర్గాల మద్దతు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పద్మారావు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంకు అన్ని వర్గాల మద్దతు సంపూర్ణంగా ఉందని పార్టీ మండలాధ్యక్షుడు పాంగి పద్మారావు తెలిపారు. జోలాపుట్టు పంచాయతీలో పార్టీ నేతలు సమావేశమయ్యారు. మత్స్యలింగంకు మండల స్థాయిలో కేడర్ లేదని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు పద్మారావు మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో అరకు ఎమ్మెల్యేగా మత్స్యలింగం గెలవడం ఖాయమన్నారు. ఆరు మండలాల్లో మత్స్యలింగం గెలుపునకు వైఎస్సార్‌సీపీ కేడర్ ఉత్సాహంగా పని చేస్తుందన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త జై జగన్, జై మత్స్యలింగం అంటూ మద్దతు తెలుపుతున్నారని, విమర్శించే వారందరికీ ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ జగబంధు, సర్పంచులు రమేష్, నీలకంఠం, నోయిన, ఎంపీటీసీ కమల పాల్గొన్నారు.

లోతట్టు గిరిజన తండాలో పోలీసు బృందం పర్యటన

- అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచన



కిండంగి గిరిజనుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్న పోలీసులు

రాజవొమ్మంగి: మండల కేంద్రానికి దాదాపు 40 కిలోమీటర్ల దూరంలోని ఆదివాసీ తండా కిండంగిని సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. లోదొడ్డి పంచాయతీకి చెందిన ఈ గ్రామంలో బాహ్య ప్రపంచానికి దూరంగా ఎత్తయిన కొండలపై గిరిజనులు ఏ విధంగా జీవనం సాగిస్తున్నది ఆరా తీశారు. పిల్లలకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నివసిస్తున్న కోదు సామాజిక వర్గానికి చెందిన స్త్రీ, పురుషులతో మాట్లాడారు. ఏ అవసరం వచ్చినా తమకు సంప్రదించాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. సారా జోలికి పోవద్దని, గంజాయి వంటి పంటలు పండించొద్దని హితవు పలికారు. జంతువులను వేటాడేందుకు ఉపయోగించే నాటు తుపాకులు ఉంటే స్వచ్ఛందంగా స్టేషన్‌కు అప్పగించాలని సూచించారు. గ్రామానికి తాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించాలని ఆదివాసీలు వారిని కోరారు. ఎస్సై రఘునాథరావు, సాయుధ సివిల్, స్పెషల్ పోలీసులు పాల్గొన్నారు.

కోడ్ నేపథ్యంలో పేర్లు, గుర్తుల తొలగింపు

నాతవరం: ఎన్నికల కోడ్ అమలు విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పచ్చ నేతలకు కోడ్ వర్తించదా అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించి మండల కార్యాలయాల్లోని శిలాఫలకాలపై మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పేర్లను ఆదివారం దగ్గరుండి మూసివేశారు. మండల వ్యాప్తంగా జెండాలను తొలగించారు.